క్లుప్తంగా

నేటి నుంచి ఇంటింటి సర్వే

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని అన్ని వార్డుల్లో శనివారం సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. ఇప్పటికే మూడు రోజుల పాటు ఎన్యుమరేటర్లు 310బ్లాక్‌లలో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించారు. సర్వేలో ఆధార్ కార్డు, రేషన్‌కార్డు నంబర్లు, ఆస్తులు, కులం తదితర వివరాలు సేకరించనున్నారు. ప్రొఫార్మలో 50ప్రశ్నలు పెట్టిన ప్రభుత్వం రైతు బంధు, రుణ మాఫీ లాంటి వివరాలు పొందుపరచకపోవడం గమనార్హం.

బీజేపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీజేపీ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి

నకిరేకల్ : పట్టణంలోని బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా 30లక్షల పైచిలుకు సభ్యత్వం నమోదు కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యానాల శంకర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగిలయ్య, నాయకులు గుడుగుంట్ల సాయన్న, మండల వెంకన్న, నవీన్‌రెడ్డి, చినేని జాని, యానాల శ్రీనివాస్‌రెడ్డి, బుడిగే సైదులు, గర్రె మురళిమోహన్, పందాల సైదులు, నాగయ్య, శ్రీను, లక్ష్మయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా యాదయ్య



మర్రిగూడ : మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన సీపీఎం మండల 8వ మహాసభలో ఆ పార్టీ మండల కార్యదర్శిగా ఏర్పుల యాదయ్యతో పాటు మరో ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో యాదయ్య మాట్లాడారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్స్, రేషన్‌కార్డుల మంజూరు కోసం, మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

చండూరు : మునుగోడు మండల కేంద్రంలోని అమరవీరుల భవన్‌లో ఈనెల 10న నిర్వహించే చేతివృత్తిదారుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని నియోజకవర్గ వృత్తి సంఘాల నాయకులు జెర్రిపోతుల ధనంజయ్య, వరికుప్పల ముత్యాలు, సాగర్ల మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళి, జిల్లా నాయకులు కొండ వెంకన్న హాజరవుతున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు విద్యార్థి ఎంపిక



హేమంత్

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ.హేమంత్ రాష్ట్ర స్థాయి అండర్-14 విభాగంలో ఖోఖో జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం లుకేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నల్లగొండలో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబర్చినందుకుగాను రాష్ట్ర జట్టుకు హేమంత్‌ను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే అండర్-14 విభాగంలో ఖోఖో జట్టుకు హేమంత్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హేమంత్‌ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మునుగోడు : గ్రామాల్లో ఉన్న ప్రతి కుటుంబాన్ని గుర్తించి ఆ కుటుంబానికి స్టిక్కర్ వేయాలని ఎంపీడీఓ విజయభాస్కర్ సూచించారు. మండలంలో కొనసాగుతున్న కుటుంబ సర్వే స్టిక్కరింగ్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలోని 27గ్రామాల్లో పనిచేస్తున్న 93మంది ఎన్యుమరేటర్లు 14763 ఇళ్లకు స్టిక్కర్లు అటించినట్లు తెలిపారు. కొన్ని గ్రామాల్లో 100శాతం స్టిక్కరింగ్ వేయగా మరికొని గ్రామాల్లో 5, 10శాతం మిగిలిందన్నారు. నేటి నుంచి స్టిక్కరింగ్ ఆధారంగా కుటుంబ సమగ్ర సర్వే కొనసాగిస్తారన్నారు.

గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా ఎర్రనాయక్

మిర్యాలగూడ : గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా దామరచర్ల మండలానికి చెందిన లావుడియా ఎర్రనాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన సంఘం జిల్లా మహాసభలో ఎన్నుకున్నట్లు శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు.

అధ్వాన రోడ్డుతో అవస్థలు



కేతేపల్లి శివారులో కుంటను తలపిస్తున్న మూసీకి వెళ్లే రోడ్డు



కొత్తపేట సమీపంలో..

- గుంతలమయంగా మూసీ ప్రాజెక్టుకు వెళ్లే రహదారి
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రయాణికులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు

కేతేపల్లి : కేతేపల్లి నుంచి మూసీ ప్రాజెక్టు వద్దకు వెళ్లే బీటీరోడ్డు అధ్వానంగా మారింది. దాదాపు 12కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డులో గతంలో పరిచిన కంకర లేచి అస్తవ్యస్తంగా మారింది. అడుగడుగునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఈ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూసీ కుడి ప్రధాన కాల్వ పక్క నుంచే ఈ రోడ్డు ఉండడంతో జాలు రూపంలో బైటకు వచ్చిన నీరు, వర్షపునీరు రోడ్డుపై ఏర్పడిన గుంతల నిండా నిండి రోడ్డంతా కుంటను తలపిస్తుంది. ప్రధానంగా ఈ రహదారిలో నకిరేకల్, శాలిగౌరారం మండలాల ప్రజలతో పాటు కేతేపల్లి మండలంలోని కొత్తపేట, గుడివాడ, కాసనగోడు, బొప్పారం గ్రామాలతో పాటు మూసీ ప్రాజెక్టు వద్ద ఉన్న బీసీ బాలుర గురుకుల పాఠశాల వద్దకు వెళ్లే ప్రజలు ఆటోలు, ద్విచక్రవాహనాలపై నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారు. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మరీ రాత్రి సమయంలో మాత్రం రోడ్డులో ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిన గుంతల లోతు తెలియక పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు కూడా ఉన్నాయి. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈరోడ్డు మరమ్మతులకు అప్పటి ప్రజాప్రతినిధులు హడావుడిగా శంకుస్థాపనలు చేసినా నేటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

గురుకుల విద్యార్థుల ఇబ్బందులు..

కేతేపల్లి నుంచి మూసీ ప్రాజెక్టు వరకు సరైన రోడ్డుమార్గం లేకపోవడంతో ప్రాజెకు వద్ద ఉన్న జ్యోతి భాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. ఈ పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే పాఠశాల వరకు బీటీరోడ్డు లేకపోవడంతో బస్సు సౌకర్యం లేక ఇక్కడకు వచ్చేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూసీ ప్రాజెక్టు వరకు రోడ్డును అభివృద్ధి చేసి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతల రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం



కేతేపల్లి నుంచి మూసీ వరకు ఉన్న రోడ్డులో మా గ్రామానికి రాకపోకలు సాగించాలంటే గుంతలమయంగా మారిన రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. ఈ రోడ్డులో ప్రయాణించే వాహనాలు త్వరగా పాడవుతున్నాయి. పాలకులు మారుతున్నా రోడ్డుకు మాత్రం ఎవరూ మరమ్మతులు చేపట్టడం లేదు. ఎమ్మెల్యే స్పందించి రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి.

– భద్రయ్య, కొత్తపేట

నిధులు కేటాయించాలి



కేతేపల్లి నుంచి మూసీ ప్రాజెక్టు వరకు ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేస్తే మూసీ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. గురుకుల పాఠశాల వరకు బస్సు సౌకర్యం ఏర్పడితే విద్యార్థుల ఇబ్బందులు తొలుగుతాయి. ప్రజాప్రతిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి మూసీ వరకు బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించేలా చూడాలి.

– రాచకొండ గోపి, గుడివాడ

గ్లోబల్ పీస్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



శ్రీనివాసులను సన్మానిస్తున్న ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య నాయకులు

చండూరు : సామాజిక సేవారంగంలో ముందుంటూ, ఇటీవల మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు–2024ను అందుకున్న గాంధీజీ ఫౌండేషన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును శుక్రవారం స్థానికంగా రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు శ్రీపతి శేఖర్‌రెడ్డి, గోపిడి నారాయణరెడ్డి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శ్రీనివాసులు గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు సాధించడం గర్వకారణమన్నారు. ఆయన మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోన వెంకటేశ్వరరావు, కోశాధికారి మట్ట చెన్నయ్యగౌడ్, దయాకర్‌రెడ్డి, సత్యం, శ్రీనివాస్, యోగేశ్వరరావు, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, నల్లగొండ టౌన్ అధ్యక్షులు అజీజ్, జవహర్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పగిడాల జలంధర్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వగడాల ఉపేందర్‌రెడ్డి, ఎలినేని రాధాకృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల దుర్గాప్రసాద్, సింగిరెడ్డి ప్రభాకర్, సరికొండ వెంకన్న పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



అవగాహన సదస్సులో పాల్గొన్న సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు మంజుల సూర్యవర్, షేక్ ఆరీఫ్

నకిరేకల్ : చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్, జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్ అన్నారు. న్యాయ సేవాదినోత్సవం సందర్భంగా పట్టణంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు పాల్గొని విద్యార్థులకు చట్టాలను వివరించారు. 18ఏళ్లలోపు వారు వాహనాలు నడపరాదన్నారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకుని ఉన్నత చదువులు చదవి మంచి పేరుతెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, న్యాయవాదులు ప్రకాష్ రావు, కొండ యాదగిరి, అక్కెనపల్లి వీరస్వామి, డి.సోమయ్య, వంగూరి వెంకన్న, పులి పాపయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

నల్లగొండ టూటౌన్ : నిజామాబాద్‌లో ఈనెల 11నుంచి 13వరకు నిర్వహించనున్న 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలికల అండర్-17 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు ఎంపికైంది. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన పోటీల్లో 80మంది క్రీడాకారులు పాల్గొనగా ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విమల, వ్యాయామ ఉపాధ్యాయులు మెర్సి ప్రభావతి, రవీందర్, శ్రీనివాసులు, శ్రీనివాస్, కవిత, ఇమాంకరీం, శంభులింగం, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



సభలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నకిరేకల్ : కమ్యూనిస్టు కార్యకర్తగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ పట్టణ 11వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని మోదీ అవలంబిస్తున్న విధానాలతో ప్రభుత్వ రంగ సంస్థలు మూత పడుతున్నాయన్నారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. పార్టీ నాయకురాలు చెన్నబోయిన నాగమణి అధ్యక్షతన జరిగిన మహాసభలో నాయకులు కందాల ప్రమీల, వంటిపాక వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకట్‌గౌడ్, ఇందిరా, నాగమణి, వంటిపాక కృష్ణ, గింజల లక్ష్మి, సాకుంట్ల నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి నర్సింహ పాల్గొన్నారు.

సీఎం పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



రేవంత్‌రెడ్డి పాదయాత్రకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ : యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలం సంగెం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టే పాదయాత్రకు నియోజకవర్గం నుంచి శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి మర్రిగూడ బైపాస్ వరకు కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ప్రారంభించారు. పాదయాత్రకు వెళ్లిన వారిలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు, బొజ్జ శంకర్, గడిగ శ్రీనివాస్, ప్రదీప్ నాయక్, గణేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన కంఠమహేశ్వరస్వామి కల్యాణోత్సవాలు



జలబిందెలతో వస్తున్న గౌడ కులస్తులు

శాలిగౌరారం : మండలం కేంద్రంలో శ్రీకంఠమహేశ్వరస్వామి కల్యాణ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉత్సవాల్లో భాగంగా గౌడ కులస్తులు గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి దీక్షలో ఉన్న భక్తులు జలాభిషేకం చేశారు. వేడుకల్లో మండల కేంద్రం పరిధిలోని మార్కెట్‌కాలనీ, బాలిశెట్టిగూడెం, పావురాలగూడెం గ్రామాల గౌడకులస్తులు పాల్గొన్నారు.

శివాలయంలో కార్తీక పూజలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)లో కార్తీక మాసంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు భగవాన్‌శర్మ లలిత సహస్రనామార్చన, అభిషేకం, శుక్రుడికి నవగ్రహ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్, స్రవంతి, నాగమణి, రమ్య, రమాదేవి, శివానీ, మంగ, పద్మ, లక్ష్మి ఉన్నారు.



అభిషేకంలో పాల్గొన్న మహిళలు

రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న సీఎం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మునుగోడు : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నియంతపాలన కొనసాగిస్తున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధిచెబుతారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంను బీఆర్‌ఎస్ నాయకులు అడ్డుకుంటారనే అనుమానంతో చిట్యాల మండలంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో పాటు మునుగోడులోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు నాయకులు స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్లోకి వచ్చిన సీఎంను ఎక్కడ నిలదీస్తారనే భయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇలా ముందస్తు అరెస్ట్‌లు చేయిస్తున్నారని అన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకుడు యడవల్లి సురేష్, ఐతగోని విజయ్‌గౌడ్, ఈద శరత్‌బాబు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అరెస్ట్

చిట్యాల : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమను ఉపసంహరించుకోకపోతే సంగెం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను శుక్రవారం మండలంలోని పెద్దకాపర్తి గ్రామశివారులో స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడితే పోలీసులతో ముందస్తు అరెస్ట్‌లు చేయించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. అనంతరం ఆయనను చిట్యాల ఎస్‌ఐ ధర్మా ఆధ్వర్యంలో మునుగోడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు మర్ల రాంరెడ్డి, బొక్కా మాధవరెడ్డి, పొట్లపల్లి చిన్నస్వామి, జానయ్య ఉన్నారు.

నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరు : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ : నిర్బంధాలతో ప్రభుత్వాన్ని నడపలేరని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం మండల పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. మూసీ ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి భారీ స్కామ్‌కు తెరలేపారని అన్నారు. అరెస్ట్‌లు, నిర్బంధాలు తమకు కొత్త కాదని, తెలంగాణ ఉద్యమంలో ఇలాంటివి ఎన్నో చూసామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలకు పాల్పడినా నాయకులు, కార్యకర్తలు ధైర్యంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అరెస్టయిన విషయం తెలుసుకున్న మండల బీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేను కలిసి సంఘీభావం తెలిపారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో మర్రిగూడ మండల మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, ఎఫ్‌ఏసీఎస్ శివన్నగూడ చైర్మన్ బాలం నరసింహ, మాకం చంద్రశేఖర్, అంగోతు హరిప్రసాద్ ఉన్నారు.



మునుగోడు పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య, నాయకులు

మాజీ ఎమ్మెల్యే కంచర్ల హౌజ్ అరెస్టు

నల్లగొండ టూటౌన్ : మూసీ పునరుజ్జీవన కోసం సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఇతర ద్వితీయ శ్రేణి నాయకులను పోలీసులు ముందస్తుగా హౌజ్ అరెస్టు చేశారు. మూసీ వద్దకు వెళ్తారనే సమాచారంతో ముందస్తుగా మాజీ ఎమ్మెల్యే బయటకు రాకుండా అతడి ఇంటి వద్ద బందోబస్తు నిర్వహించారు. దీనిపై మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చిట్యాల : యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులను, కార్యకర్తలను శుక్రవారం తెల్లవారుజామున మండల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో చిట్యాల మున్సిపల్ వైస్‌చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, చిట్యాల, వెలిమినేడు గ్రామ శాఖల బీఆర్‌ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్యగౌడ్, అర్రూరీ శ్రీశైలం, జిట్ట బొందయ్య, కోనేటి ఎల్లయ్య, బొంతల రామకృష్ణారెడ్డి, మేడి ఉపేందర్, ఆగు అశోక్, కునూరు శంకర్, బొల్లగిరి సైదులు, రుద్రవరం యాదయ్య ఉన్నారు.



నల్లగొండ టూటౌన్ : హౌజ్ అరెస్టు అయిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మర్రిగూడ : హౌజ్ అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

కట్టంగూర్ : వలిగొండ మండలం సంగెం వద్ద మూసీ పరివాహక ప్రాంతంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, పెద్ది బాలనర్సింహ, మేకల రమేష్, చెవుగోని జనార్దన్, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి మనోహర్, లింగస్వామి, ఉత్తరయ్య ఉన్నారు.

నకిరేకల్: యాదాద్రి జిల్లాలో సీఎం పర్యటన సందర్భంగా నకిరేకల్‌లో పోలీసులు ముందుస్తుగా పలువురు బీఆర్‌ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పెండెం సదానందం, గుర్రం గణేష్, యల్లపురెడ్డి సైదిరెడ్డి, పల్లే విజయ్, రాచకొండ వెంకన్నగౌడ్, రావిరాల మల్లయ్య, నడికుడి వెంకటేశ్వర్లు, చౌగోని శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

తిప్పర్తి : సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా మండల బీఆర్‌ఎస్ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, వనపర్తి నాగేశ్వర్‌రావు, కొమ్ము గిరి, పురుషోత్తం, రఘు, నాగయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నల్లగొండ : కేక్‌కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలోని మంత్రి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, పానగల్ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో..

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్యాంసుందర్, ఐతగాని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వర్‌రావు, మునాసు వెంకన్న, శ్రీరామదాసు హరికృష్ణ, చిలకరాజు శ్రీనివాస్, జాకటి మోషె, మురళి, పరమేష్, రాంప్రసాద్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సత్తయ్య, భరత్, అచ్చాలు ఉన్నారు.

నకిరేకల్ : పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, గాజుల సుకన్య, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు, నాయకులు గంగధర్‌రావు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అజిత్‌రెడ్డి, లవకుమార్‌రెడ్డి, సైదులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మునుగోడు : మండల కేంద్రంలో కుర్మ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆ సంఘం నాయకులు స్థానికంగా విడుదల చేశారు. ఈనెల 12న నిర్వహించే సంఘం 4వ వార్షికోత్సవం సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కుండే వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు రావుల ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, నియోజకవర్గ కన్వీనర్ మందుల సత్యం, మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, మల్లేష్, మందుల సైదులు, వల్లూరి లింగయ్య, బాలం మహేష్, బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'షాట్‌పుట్'లో విద్యార్థిని ప్రతిభ

మిర్యాలగూడ : నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి షాట్‌పుట్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణంలోని సెయింట్ జాన్స్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.సిరిమానిత ప్రతిభ చాటింది. ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచినట్లు పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని సిరిమానితను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.